# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023

RANGAREDDY

పేజీలు : 12
PAGES


## 5న మంత్రి కేటీఆర్ రాక

ఆమనగల్లులో నిర్వహించే భారీ బహిరంగ సభకు హాజరు

అదేరోజు బీఆర్ఎస్‌లో చేరనున్న వివిధ పార్టీల నాయకులు

ఏర్పాట్లు చేస్తున్న పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు

సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఈ నెల 3వ వారంలో కల్వకుర్తిలో సీఎం కేసీఆర్ సభ

విజయవంతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు

6



# రైతు వేదికలు చైతన్య దీపికలు





జిల్లాలో 83 క్లస్టర్లలో రైతు వేదికల నిర్మాణం

రూ.22లక్షల చొప్పున రూ.18.26కోట్ల ఖర్చు

నిత్యం అందుబాటులో ఉంటున్న ఏఈవోలు

ఆధునిక వ్యవసాయ పద్ధతులపై సూచనలు

సత్వరమే సాగు సమస్యలు పరిష్కారం..

ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



సెంటర్ స్ప్రెడ్‌లో..

**సకల వసతులతో** నిర్మించిన రైతు వేదికలు చైతన్య దీపికలై అన్నదాతలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రధానంగా సమావేశాలు, సదస్సుల నిర్వహణకు సాకర్యవంతంగా మారాయి. అధునాతన వ్యవసాయ పద్ధతులు, పంటల సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ పథకాలు వంటి వాటిపై అధికారులు అవగాహన కార్యక్రమాలు ఇందులోనే నిర్వహిస్తున్నారు. గతంలో మండలానికి ఒకరు, కొన్ని చోట్ల రెండు మండలాలకు ఒక ఏఈవో ఉన్న దృష్ట్యా అధిక గ్రామాలుండడంతో రైతులకు అందుబాటులో ఉండేందుకు వీలుండేది కాదు. సీఎం కేసీఆర్ ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేయడంతోపాటు క్లస్టర్‌కో ఏఈవోను నియమించడంతో రైతులకు మెరుగైన సేవలందుతున్నాయి. జిల్లాలో మొత్తం 83 వ్యవసాయశాఖ క్లస్టర్ల పరిధిలో 83 రైతువేదిక భవనాలను నిర్మించారు. ఒక్కో రైతు వేదిక నిర్మాణానికి ప్రభుత్వం రూ.22 లక్షల చొప్పున రూ.18.26కోట్లను ఖర్చు చేసింది. టేబుళ్లు, కుర్చీలు, మైక్ సిస్టంతోపాటు పలు సామగ్రిని సమకూర్చింది. ఏఈవో, రైతుబంధు సమితి కో–ఆర్డినేటర్ కోసం రెండు గదులు, రైతుల సమావేశం కోసం ఒక మీటింగ్ హాలుతో కూడిన రైతు వేదికలను నిర్మించారు. రైతు వేదికల నిర్వహణ కోసం తొలుత రూ.2వేలు చొప్పున అందించిన ప్రభుత్వం ఆ తర్వాత రూ.9వేల చొప్పున అందిస్తున్నది. రైతు వేదికల్లో నిర్వహించే సమావేశాల్లో వ్యవసాయశాఖ అధికారులతో పాటు రైతుబంధు సమితి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని రైతుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. సాగు సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం లభిస్తుండడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

–రంగారెడ్డి, నవంబర్ 1(నమస్తే తెలంగాణ)





తుక్కుగూడలో జరిగిన మహిళల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

# భారీ మెజార్టీనే లక్ష్యంగా..

జోరుగా కొనసాగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం

బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

లోపలి పేజీల్లో..

భారీ మెజార్టీ లక్ష్యంగా బీఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. అభ్యర్థులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వం చేపట్టిన ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు ఏ ప్రాంతానికెళ్లినా అన్ని వర్గాల ప్రజలు ఎదురొచ్చి ఘన స్వాగతం పలుకుతున్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గంలోని తక్కుగూడలో మంత్రి సబితారెడ్డి మహిళలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా.. కొడంగల్‌లో మంత్రి మహేందర్‌రెడ్డి ముమ్మరం ప్రచారం చేశారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఇంటింటికెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

-న్యూస్ నెట్‌వర్క్, (నమస్తే తెలంగాణ)



కొడంగల్‌లో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

# బీఆర్ఎస్‌లో.. మేము సైతం

7

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి గులాబీ గూటికి..



ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు